# కాంగ్రెస్ పార్టీ కబంద హస్తం నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలి



### ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయింది

### రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది అమరులు అయ్యారు

### మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ టౌన్ ఏప్రిల్ 27 (సిరి న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్బంగా మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో పార్టీ జెండాను మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బిఅర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమెదక్ జిల్లా ప్రజలందరికీ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు నాయకులకు అందరికీ బిఆర్ఎస్ పార్టీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట సాధన కోసం ఎంతో మంది అమరులు అయ్యారని వారిఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత రథసారధి కేసీఆర్ బిఆర్ఎస్ స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైందనీ, 10 ఏళ్లలో బిఆర్ఎస్ ఎన్నో సమస్యలను పరిష్కరించిందన్నారు. ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయిందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టారన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీనీ కబంధ అస్తల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎండగడుతూ బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, కృష్ణారెడ్డి, లావణ్య రెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు, కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్, మాజీ కౌన్సిలర్లు జయరాజ్, ఆరోగ్య శ్రీనివాస్, చంద్రకళ రవి, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**చేగుంట, ఏప్రిల్ 27, (సిరి న్యూస్)**



కాశ్మీర్లో ఇటీవల జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా చేగుంట మండల పరిధిలోని చందాయిపేట్ గ్రామస్తులు ఆదివారం రాత్రి క్రొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి దుర్ఘటనలు ఇక ముందు జరుగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టిగా జవాబు చెప్పాలన్నారు.

# సాయిబాబా పంచలోహ విగ్రహానికి విరాళం

**శివంపేట ఏప్రిల్ 27 ( సిరి న్యూస్)**



శివంపేట మండల కేంద్రంలోని గూడూరుగ్రామంలో గురుపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సాయి బాబా, దత్తాత్రేయ దేవాలయా ల్లో ఏర్పాటు చేయనున్న షిరిడి సాయి బాబా పంచలోహ ఉత్సవ విగ్రహా నికి హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్కు అమెరికాలోని ఫ్లోరిడా కు చెందిన డా. సుధాకర్, రచితలు తమకూతురు ప్రతిక పుట్టినరోజు సందర్భంగా రూ. 17 వేల విరాళం పంపించారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అజయ్ ,వరుణ్

**నర్సాపూర్, ఏప్రిల్ 27 సిరి న్యూస్**



హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ఎన్జీవో ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ ఆర్గనైజేషన్ నుండి పోటీలో పాల్గొని గ్లాండ్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఫార్మా సిటికల్ సైన్స్ కళాశాల కొత్తపేట విద్యార్థులు వరుణ్ ,అజయ్లు ప్రతిభ చూపారు. ఈ పోటీల ద్వారా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి ఈ స్థాయికి రావడం చాలా సంతోషం అని విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన వరుణ్ అజయ్ విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

# రైతులకు ముప్పు తిప్పులు పెడుతున్న కోతులు, కుక్కలు

### ఆరబోసిన ధాన్యమును చెల్లాచెదరు చేస్తున్న పరిస్థితి

### వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తే రైతులపై దాడులు చేస్తున్న కోతులు

**పాపన్నపేట ఏప్రిల్ 27 సిరి న్యూస్**



పాపన్నపేట మండల పరిధిలో నాగుసానిపల్లి గ్రామం తో పాటు పలు గ్రామాల్లో, రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం రోడ్లపై ఎండబెడితే కోతులు కుక్కలు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా కోతులతో సహవాసం చేయలేక పడరాని పాట్లు పడుతున్నారు. వీటికి తోడు రాత్రివేళ ధాన్యం కుప్పలపై కుక్కలు చేరి ధాన్యమును చెల్లాచెదరు చేస్తున్నాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం పంట డబ్బులు చేతికొచ్చే సమయంలో కోతులు, బుక్కుతుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ధాన్యం ఎండ బెట్టేందుకు స్థలం లేకపోవడంతో.. చాలామంది రైతులు, ఖాళీగా ఉన్న రోడ్లపై వారి ధాన్యం పోసి ఎండబెడుతున్నారు. రాత్రి సమయంలో ధాన్యం కుప్పల వద్ద కాపలా ఉండకపోవడంతో, కుక్కలు వాటిపై ఆడుకుంటున్నాయి. కోతులను వెళ్లగొ ట్టేందుకు రైతులు ప్రయత్నిస్తే..రైతులపై దాడికి దిగుతున్నాయి. అలాగే మహిళలపై కూడా దాడి చేస్తున్నాయి. వీటికి తోడు ధాన్యం కుప్పలపై కుక్కలు అలవాటు పడి టాపర్లను చింపి వేయడంతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# ఆర్టీసీ బస్సు కారు ఢీ ..యువకుడు మృతి

**శివంపేట ఏప్రిల్ 27( సిరి న్యూస్ )**




ఆర్టీసీ బస్సును కారు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో దొంతి శభాష్ పల్లి రోడ్డు మార్గంలో మధ్యలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ 19, తూప్రాన్ లో షాపింగ్ చేసుకొని తూప్రాన్ నుండి నర్సాపూర్ వైపు కారులో వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. శ్రవణ్ కుమార్ ను 108లో తూప్రాన్ప్రభుత్వ హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

# భారత్ సమ్మిట్ లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ

**నారాయణఖేడ్ ఏప్రిల్ 27 సిరి న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహించిన భారత్ సమ్మిట్ లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్.